**ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో ఆకస్మిక తనిఖీ సందర్భంగా సందర్శించెడి గ్రామంలో "గ్రామ మేలుకొలుపు" కార్యక్రమంలో చర్చించవలసిన అంశములు.**

**"గ్రామ మేలుకొలుపు"** కార్యక్రమానికి హాజరు కావలసిన ప్రభుత్వంచే నియామకం చేయబడిన ప్రతినిధులు

1. అంగన్ వాడీ వర్కర్
2. ఆశావర్కర్
3. ఆదర్శ రైతు
4. ఏఎన్‌యం
5. ఫీల్డ్ అసిస్టెంట్
6. మేస్త్రీ (తాపీదారుడు)
7. విఆర్ఓ
8. పంచాయితీ సెక్రటరీ
9. ఆరోగ్యమిత్ర
10. గోపాలమిత్ర
11. హౌసింగ్ ఏఇలు
12. విద్యా చైతన్య కోఆర్డినేటర్లు
13. విద్యా కార్యకర్తలు
14. విద్యుత్ లైన్‌మెన్లు
15. గ్రామైఖ్య మండల లీడర్లు
16. త్రాగునీటి పైప్‌లైన్ పరిరక్షణ కమిటీ సభ్యులు
17. చౌక దుకాణపు డీలరు
18. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు
19. స్వచ్ఛంద మహిళా మండలి సంస్థల ప్రతినిధులు.
20. బ్రాంచ్ పోస్టు మాస్టర్లు, తదితరులు.

గ్రామ **"గ్రామ మేలుకొలుపు"** కార్యక్రమంలో **చర్చించవలసిన** అంశములు :-

## అ. విద్యా అంశం :-

1. విద్యార్థుల గైర్హాజరు వంద శాతం తగ్గించుట
2. విద్యార్థులు చదువుకొనుటకు ఇంటి యందు చక్కటి వాతావరణం తల్లిదండ్రులు కల్పించుట గురించి.
   (టీవిలో ప్రసారమగు మొగలిరేకులు తదితర సీరియల్స్‌ను వీక్షించుట పరిమితం చేయుట)
3. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కలిగించుట.
   (చేతులను సబ్బుతో శుభ్రపరచట, ప్రతి రోజు స్నానం ఆచరించుట, చేతివేలి గోళ్లు క్రమం తప్పక కత్తిరించుట, పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా వినియోగించుట)

4. విద్యార్థినిలు ప్రతి నెల 5 రోజుల పాటు గైర్హాజరు కానవసరంలేదనెడి విషయంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించుట
5. నాణ్యమైన గుణాత్మక విద్యను విద్యార్థులు పొందే రీతిలో తల్లిదండ్రులను ప్రోత్సహించుట

(జిల్లాలో ప్రతి రోజు 15 శాతం నుంచి 30 శాతం విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు అవుతున్న విషయం తలియపర్చుతూ 6 లక్షల మంది విద్యార్థులలో రోజు 2 లక్షల మంది విద్యార్థులు గైర్హాజరు అవుతున్న విషయాన్ని విషదీకరించి అందరూ ప్రతి రోజు బడికి హాజరవుదాం అనెడి భావనను విద్యార్థులలో ప్రగాడంగా కలిగేలా అవగాహన కలిగించాలి. విదాం, వినేలా చేదాం, మూలాలకు వెళ్లాం కలుపుకొని పోదాం, చక్కకగా చదువుకుందాం, ఉజ్వల భవిష్యత్ పొదుదాం అనే భావన ప్రతి ఒక విద్యార్థులలో కలిగేలా అవగాహన కల్పించాని )

## ఆ. ఆరోగ్యం - పరిరక్షణ.

1. వంద శాతం ప్రసవాలు ఆసుపత్రుల యందే జరిగేలా అవగాహనఆశావర్కర్ల ఏర్పాటుకు కృషిచేసిన డా.ఆరారే చేపట్టిన పద్ధతి గురించి వివరించాలి (ఆశావర్కర్లు, ఏఎన్‌యంలు)
2. కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను వివరించుట శస్త్ర చికిత్సల లక్ష్యాల సాధన
3. బాలిక శిశు భ్రూణ హత్యల నివారణ పై అవగాహన
4. చిన్నారులకు నిర్ణీత టీకాలు వేయించుటలో సమయపాలన పాటించుట
5. నీటి నిల్వలను తొలగించుట - డ్రైడేగా పాటించుట, దోమల నివారణ చర్యలు చేపట్టుట పై అవగాహన
6. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ, రక్త హీనత పరీక్షలు నిర్వహించుట పౌష్టికాహారం గురించి వివరించుట.

## ఇ. భూగర్భ జలాలు అవగాహనః

1. "వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు ఇంకిపోవడం"అంశంపై అవగాహన కల్పించుట
2. అధిక బోర్లు వేయుట వల్ల కలుగు ఆర్థిక నష్టాల గురించి తెలియజేయుట
3. వాల్టా చట్టం గురించి అవగాహన కల్పించుట.
4. గంగమ్మ తల్లి దయ అనెడి మూఢనమ్మకాన్ని విడనాడే రీతిలో అవగాహన కల్పించుట.

   (గతంలో జిల్లాలో 50 వేల బావులు మాత్రమే ఉండేవి అనెడి విషయం ప్రస్తుతం జిల్లాలో 2 లక్షల పైబడి బోర్లు ఉన్నాయనెడి విషయం, వర్షపాత శాతం పెరగలేదనేడి విషయం, సమీపంగా నూతన బోరు వేయడం నీటి చౌర్యానికి పాల్పడడం తదితర అంశాల గురించి వివరంగా తెలియపర్చుట)

## ఈ. వ్యక్తిగత నమూనా మరుగుదొడ్ల నిర్మాణ ప్రాముఖ్యత :

1. ప్రతి గృహంనకు వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరతపై అవగాహన
2. తక్కువ వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించుట (పశ్చిమ బెంగల్ రాష్ట్రం లోని మీర్జాపూర్ గ్రామంలోని మరుగుదొడ్ల నిర్మాణం గురించి వివరించుట.)
3. బహిరంగ మలవిసర్జన వలన కలుగు దుష్పరిణామాలు వివరించుట అంటువ్యాధుల వ్యాప్తి చెందుట, గురించి, మలవిసర్జన రహస్యంగా ఉండాలని - మూఢాచారాన్ని విడనాడాలనెడి విషయాలను వివరించాలిఅతి తక్కువ వ్యయంతో మరుగుదొడ్లను నిర్మించుకొన్న వారిని బహిరంగంగా అభినంది ంచుటకై కార్యక్రమం ఏర్పాట్లు.
4. వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం వలన - మహిళల గౌరవప్రతిష్టలు పెంపొందగలవనెడి విషయం -దౌర్జన్యం, అత్యాచారాలు నివారణ గురించి-వివరించాలి

## ఉ. బీమా సౌకర్యం పొందుటపై అవగాహన

1. ప్రతి ఒక నిరుపేద మరియు ఉపాధి హామి కూలీలు 15/- రూపాయల బీమా ప్రీమియంతో తపాలా బీమా ఓరియంటల్ పథకంలో సభ్యత్వం పొందే రీతిలో అవగాహన కల్పించుట
2. అమ్ ఆద్మీ యోజన బీమా పథకం, బుంకర్ బీమా యోజన పథకం, అభయహస్తం బీమా పథకం, బాల బీమా పథకం గురించి వివరిస్తూ అవగాహన కల్పించిచైతన్యపరచుట,బీమాపథకాల గురించి చర్చించాలి.
   (జిల్లాలో వివిధ ప్రమాదాల వలన సగటున 600 మంది మరణిస్తున్నారని తెల్పుట, ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల వారసులు అనాధలవుట, సత్వరమే వారికి ఆర్థిక ప్రయోజనం చేకూరుటకు 15/- రూపాయల బీమా పథకం యొక్క ప్రాముఖ్యతను, అవసరతను వివరించుట వారిలో నెలకొన్న నిస్సహాయతను తగ్గించుట, బీమా మొత్తం చెల్లింపులో అధికారులు జరిపేడి కృషిని తెలియజేయుట తదితర అంశాల గురించి చర్చించుట)

## ఊ. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చెంతకు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్దకు వెళ్లరాదనే విషయాన్ని ---- రుణాల చెల్లింపులు సక్రమంగా చేసి బ్యాంకుల చే ఆర్థిక రుణాలు పొందుటపై అవగాహన కల్పించుట.

1. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లించినచో బ్యాంకుల నుంచి తిరిగి రుణాన్ని పొందు అవకాశాలపై అవగాహన కలిగించుట.
2. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల రుణంపై వసూలు చేయు వడ్డీ, మైక్రో ఫైనాన్స్ సంస్థలు రుణంపై వసూలు చేయు వడ్డీ, బ్యాంకులకు చెల్లించవలసిన వడ్డీకన్న ఎక్కువ చెల్లించాల్సి వుంటుందనెడి అంశంను సమగ్రంగా వివరించాలి. బ్యాంకుల ద్వారా రుణం పొందితే కలుగు లాభాల గురించి వివరించాలి. తగు విధంగా సమన్వయం చేయాలి.

3. పొందిన రుణంను వంద శాతం చెల్లించే ప్రక్రియపై అవగాహన కలిగించాలి
4. వేడుకల సమయాలలోఆడంబరాలకు పోయి అనవసర ఖర్చులు చేసి అప్పులపాలవరాదనెడి విషయాన్ని వివరించాలి.
5. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల , మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆకర్ష పూరితమైన మాటలకు, వాగ్దానాలకు మోసపోరాదని విషయంపై చర్చ చేయాలి.
6. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల , మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పు చేసి ఏ కార్యక్రమాన్ని చేపట్టరాదెనెడి విషయాన్ని గ్రహించేలా అవగాహన కల్పించాలి. (ముఖ్యంగా అమ్మాయిల వివాహాలు,గృహ నిర్మాణాలు బోర్లు వేయడం, స్థాయికి మించి పిల్లలకు కార్పొరేట్ విద్యానందించాలని తలంచడం తదితర అంశాలపై)

బాంగ్లాదేశ్ ఆర్థిక శాస్త్రవేత్త మహమ్మద్ యూసఫ్ పేదరికంపై చేపట్టినపరిశోధనలో నిరుపేదలు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల వద్ద అధిక వడ్డీ మొత్తాలకు అప్పులు చేసి వారు సంపాధించిన ఆదాయంలో అధిక మొత్తం వడ్డీలకే చెల్లించడం వలన పేదరికం నుంచి విముక్తి పొందలేరనే విషయం వివరించాలి. దేశంలో బ్యాంకుల వద్ద 36 లక్షల కోట్ల డబ్బు నిల్వ కలదని, 26 లక్షల కోట్లు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు వ్యయం చేసిననూ ఇంకను 10 లక్షల కోట్ల రూపాయలు నిల్వ ఉంటుందని, సదరు నిల్వ నుంచి రుణాల మంజూరుకు అవకాశం ఉందనెడి విషయాన్ని వివరించడం.

మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్ద రుణాలు పొంది సకాలంలో చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలను వివరించి, మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్దకు రుణాల కొరకు వెళ్లకూడదనే విషయం వివరించాలి.

బ్యాంకు నందు డబ్బు ఉంది రుణం తీసుకొనే శక్తి మనం పొందాలి అనెడి భావనను ప్రతి ఒక్కరిలో కలిగేలా స్ఫూర్తి కలిగించాలి. బ్యాంకు అధికారులకు విశ్వాసం కలిగేలా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని వివరించాలి.

## ఋ. ఆహార భద్రత :-

1. పంటలు పండినపుడు ధాన్యం రేటు తక్కువుగా వుంటుందని, భవిష్యత్తులో ధరలు పెరిగే అవకాశం వున్న ధాన్యంను ముందస్తుగనే కొనుగోలు చేసి నిల్వ చేసుకొనవలనెడి విషయముపై అవగాహన కలిగించాలి. (కందిపప్పు, పెసరపప్పు ఇతరత్రా ధాన్యాల కొనుగోలు గురించి వివరించాలి)
2. గ్రామాలలోని మహిళా స్వయం సహాయక బృందాల మహిళలచే ఆహార భద్రత అంశంపై అవగాహన కల్పించాలి
3. ఆ గ్రామంలో పండే పంటలను గ్రామస్థులే కొనుగోలు చేసే రీతిలో చర్యలు చేపట్టేలా అవగాహన కల్పించాలి.
(భవిష్యత్తులో ధరలు పెరిగే ధాన్యాలు, చిరు ధాన్యాలను పంట పండిన సమయంలోనే ప్రతి కుటుంబమూ సంవత్సరంనకు సరిపడ ధాన్యాన్ని కొనుగోలు చేసినచో పైకం ఆదా చేయుటకు ఆస్కారం ఉంటుందని

తెలియజేయాలి ముఖ్యంగా కందిపప్పు కొనుగోలు అంశంపై ధరల వ్యత్యాసాలను వివరించి కొనుగోలు చేసి ఆహార భద్రత పొందేలా అవగాహన కలిగించాలి)

## ఋ. పాడి పశుసంపద పెంపకం ప్రాముఖ్యతపై అవగాహన ః

1. జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టియందుంచుకొని ప్రతి కుటుంబం ఒక పాడి పశువులు కలిగి ఉండాలనెడి అంశాన్ని వివరిస్తూ తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగయ్యే విధానాల గురించి వివరించాలి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులైననుమా పరిస్థితులనైననూ ఎదుర్కొనవచ్చుననే ఆత్మస్థైర్యం కలిగించాలి.
2. ఆర్థిక ప్రయోజనం చేకూర్చే పాడి పశువులు మృతి చెందినచో రైతు నిస్సహాయతకు గురి కాకుండా గ్రామంలోని రైతులందరు సమిష్టిగా ప్రతి పాడిపశువు చొప్పున కొంత మొత్తాన్ని స్వచ్ఛంద నిధిగా ఏర్పాటు చేసుకొని పాడిపశువు మృతి చెందిన రైతుకు అందజేసే విధానాన్ని ఏర్పాటు చేసుకొని నిస్సహాయత, వత్తిడిని నుండి విముక్తి పొందుటకు వీలగుననెడి విషయాన్ని వివరించాలి.

## ఎ. ఇందిరమ్మ గృహ నిర్మాణం ః-

1. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్దిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయంతో సకాలంలో (3 మాసాలలోపు) గృహ నిర్మాణాల్ని పూర్తి చేసుకొని ప్రభుత్వ ం అందించెడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించాలి.
2. గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలనే అభిమతంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల వద్ద అధిక వడ్డీలు తెచ్చి అప్పులపాలు కారాదని వివరించాలి అదేవిధంగా బిల్లుల చెల్లింపు ఆలస్యం అవుతుండడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులను ఆశ్రయిస్తున్నారని వారి కబంధహస్తాలతో చిక్కుకోకుండ లబ్దిదారులను గట్టెక్కించడానికి గృహ నిర్మాణాలకు సంబంధించి వివిధ దశలలో గృహ నిర్మాణ శాఖాధికారులు చెల్లించు బిల్లుల వివరాలను వారికి సమర్పించవలసిన అంశాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం.
3. దళిత, గిరిజనుల ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిన మొత్తం గురించి అవగాహన కల్పించడం
4. ఎంపిడిఓ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఫిర్యాదుల పెట్టెల ఆవశ్యకతను వివరించి సద్వినియోగపర్చుకొనేలా అవగాహన కల్పించడం
5. లబ్దిదారుడు సకాలంలో గృహ నిర్మాణంను పూర్తి చేయుట , వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టుట తదితర ప్రక్రియల ద్వారా కలిగెడి ప్రయోజనాలపై అవగాహన కల్పించవలెను
(లబ్దిదారుడు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల నుంచి అప్పు పొంది గృహ నిర్మాణం చేపట్టినచో వడ్డీతో సహా చెల్లించెడి మొత్తం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం 54 వేలకు రూపాయలకు మించి అవుతుందని తద్వారా లబ్దిదారుడు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థునికే రుణపడతాడనెడి విషయంను తెలియపర్చాలి)

## ఏ.వ్యవసాయం :-

1 ప్రతి రైతు గ్రామంలోని ఆదర్శ రైతు సేవలను వినియోగించుకోవాలి
2 ఆదర్శ రైతు ద్వారా వ్యవసాయ పంటలకు సంబంధించి ఆధునిక సమాచారంను తెలుసుకొనేలా చైతన్యం కల్పించాలి
3 భూసార పరీక్షలు, విత్తన శుద్ధి, రసాయన ఎరువుల వృధా వినియోగం, సేంద్రీయ ఎరువుల వినియోగం, పాడిపశువులు, రైతు వాణి, పొలంబడి తదితర వ్యవసాయ కార్యక్రమాలను ఆలకించుట, తిలకించుటపై అవగాహన కల్పించాలి. పంటదిగుబడి అంశాల గురించి - చీడ పీడలనివారణలో భాగంగా పొలంగట్లపైన వేయవలసిన పంటల గురించి - చర్చించుట.
4 ప్రతి సంవత్సరం ఒకే పంటను సాగు చేయక భూసార పరీక్షలు నిర్వహించి పంటల మార్పిడి గురించి అంతర్ పంటల ప్రయోజనం గురించి అవగాహన కల్పించాలి.

## ఐ. రక్షిత త్రాగు నీరు సరఫరా పారిశుద్యం:

1. గ్రామంలో ప్రతి ఒక్కరికి రక్షిత త్రాగునీరు ఆవశ్యకత గురించి వివరించాలి
2. గ్రామంలో చివరిలో ఉన్న కుటుంబాలకు కూడా పైప్ లైన్ రక్షిత త్రాగునీరు అందవలసిన ఆవశ్యకత గురించి తెలియచేయాలి
3. రక్షిత త్రాగు నీరు పైప్‌లైన్ల పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి
4. రక్షిత త్రాగు నీటి సరఫరా ప్రతి ఒక్కరికి అందవలసిన అవసరతను వివరిస్తూ విద్యుత్ మోటర్లు వేసి నీటి సరఫరాపై అధిక వత్తిడి కలిగించే చర్యలకు పాల్పడరాదనెడి విషయంపై అవగాహన కల్పించుట
5. రక్షీత త్రాగు నీరు వృధాకాకుండా నియంత్రణపై అవగాహన కల్పించుట
6. రక్షిత త్రాగునీరు ట్యాంకుల వద్ద బోరింగ్‌పైపుల వద్ద పరిశుభ్రతను పాటించుటపై అవగాహన కల్పించుట.

## ఒ. గ్రామ న్యాయ వ్యవస్థ ఏర్పాటు.

1. గ్రామంలో ఏదేని చిన్నపాటి సమస్య సంఘటన ఏర్పడినచో ఘర్షణలకు వివాదాలకు పాల్పడక అనవసరంగా కోర్టులకు వెళ్లుట తద్వారా కలిగే నష్టాలను, ఆర్థిక ఇబ్బందులను వివరించి అవగాహన కల్పించుట
2. గ్రామంలో అందరికి ఆమోద యోగ్యమైన ముగ్గురు గ్రామ పెద్దల వద్దకు సమస్యలు తీసుకొని వెళ్లి వారిచే సమస్యను పరిష్కరింప చేసుకొని వివాదాలకు తావు లేకుండా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలనే అంశ ంపై అవగాహన కల్పించుట.

## ఓ. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం

1. ప్రతి ఒక్క నిరుపేద మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పాల్గొని ఆర్థిక పరిపుష్టిని పొందగలిగేలా అవగాహన కల్పించాలి.
2. ప్రతి ఒక్కరు సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొనేలా చైతన్యపర్చాలి
3. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం లో భాగంగా చేపట్టే సామాజిక మౌళిక సదుపాయాల అభివృద్ధి, భూ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకొనేలా, సద్వినియోగపర్చుకొనేలా అవగాహన కలిగించాలి

4. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పాల్గొను కూలీలు, రైతుల వ్యవసాయ భూములలో కూలీలుగా లాటరీ పద్ధతి ద్వారా వెళ్లే పద్ధతిపై అవగాహన కల్గించాలి

## ఔ. సామాజిక భద్రతా పింఛన్లు

1. వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న పింఛను దారులు వారి వివరాలను గ్రామ సమాచార రిజిష్టరు నందు నమోదు చేయించుకొనేలా అవగాహన కల్పించాలి
2. గ్రామ సమాచార రిజిష్టరు నందు అనర్హులు, ఒకే లబ్దిదారుడు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన విషయం బహిర్గతం అవుతుందని తద్వారా గ్రామ సమాచార రిజిష్టరు నందు నమోదు చేసే ప్రక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి.

జిల్లా కలెక్టరు

అనంతపురం.

# గ్రామ మేలుకొలుపు ప్రసంగం.

స్థాయీ, తారతమ్యాలను విడనాడి ప్రతి ప్రభుత్వ సిబ్బంది వారు నిర్వహించవలసిన విధులను నూరుశాతం నెరవేర్చితే గ్రామీణ ప్రజల నుంచి ఎన్నో ప్రశంసలను పొందుటకు తద్వారా అపూర్వ గౌరవభావం వారికి ఏర్పడుతుందని జిల్లా కలెక్టరు డా.బి.జనార్థనరెడ్డి పేర్కొన్నారు.

మంగళవారం ఉదయం బత్తలపల్లి మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టరు డా.బి.జనార్థనరెడ్డి గ్రామ మేలుకొలుపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టరు బి.ఎన్.చెన్నకేశవరావు, డ్వామా పిడి మురళీ, డిఆర్ డిఏ పిడి రంగయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బలరామయ్య, ధర్మవరం ఆర్డిఓ ప్రభాకర్ పిళ్లై, ఇన్‌చార్జి డిపిఓ అహమ్మద్ హూస్సేన్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బత్తలపల్లి మండల ఎంపిపి పుల్లానాయుడు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ఆదర్శ రైతులు, విఆర్ ఓలు, విద్యుత్ లైన్‌మెన్‌లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్సు, ఆశావర్కర్సు, గోపాలమిత్ర, ఆరోగ్యమిత్ర, గ్రామైఖ్య మండల లీడర్లు, సర్పంచులు, హౌసింగు బోర్డు ఏఇలు, సంబంధితులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి గ్రామ పంచాయితీలోనూ గ్రామ సభలు ఏర్పాటు చేయాలని సూచించినదని అందులకనుగుణంగా గ్రామ స్థాయిలో ప్రతిప్రభుత్వ చిన్నపాటి సిబ్బంది, ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన చిన్నపాటి సేవా కార్యకర్తలు, వారు నిర్వహించవిలసిన విధులను సంపూర్ణస్థాయిలో నిర్వహించినచో గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనటువంటి కార్యక్రమాలను అందించవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సమస్యలు కలవని అందులలో చెప్పుటకు లేక తెల్పుకొనుటకు అనువైన సమస్యలు కొన్ని తెల్పలేని సమస్యలు కొన్ని ఉంటాయన్నారు. ధర్నాలు చేయుట ద్వారా దండలువేసి, దండాలు పెట్టి తెలుపుకునే సమస్యలు కొన్ని ఉంటాయని, అదే రీతిలో చెప్పలేని సమస్యలు కూడా కొన్ని ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి స్థాయిల్లో నెనే ఫలానా అధికారినయితే ఎలాంటి సేవలందించాలా అనెడి భావనతో సేవలు అందించాలన్నారు. ప్రజా సమస్యలను విజ్ఞాన సమాచారంతో తెలియపరచి సమస్యలపై ఉధృతిని కొంత తగ్గించడమే గ్రామ మేలుకొలుపు కార్యక్రమం సారాంశమన్నారు. అందరికీ అవగాహన కల్గించి సార్థకత చేకూరే రీతిలో సమస్యను పరిష్కరించినచో ఎంతో మేలుకలుగుతుందన్నారు.

వర్షాభావ పరిస్థితులను అనునిత్యమూ ఎదుర్కొనే అనంతపురం జిల్లాకు విద్య ఎంతో ప్రాముఖ్యతాంశమన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 15 నుంచి 30 శాతం విద్యార్థులు ప్రతిరోజూ తరగతులకు గైరుహాజరగుతున్నారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి గైరుహాజరు శాతాన్ని తగ్గించాలన్నారు. ఇందుకై కార్యాచరణ ప్రణాళికతో చర్యలు చేపట్టామన్నారు. తల్లిదండ్రులు, వారి పిల్లలకు చదువుకొనుటకు ఇంటియందు చక్కటి వాతావరణమూ, సమయమూ కల్పించాలన్నారు. పిల్లలకోసం టీవీలు చూడడం తగ్గించుకోవాలన్నారు. దేశంలో యువత ఎక్కువగా ఉండి సక్రమమైన నాణ్యమైన విద్యను పొందని యువతవలన సమాజానికి ఎంతో నష్టము ఏర్పడునన్నారు. కావున ప్రతి ఒక్కరూ నాణ్యమైన విద్యను పొందుటకు తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతను

తీసుకోవాలన్నారు. వందశాతం ప్రసవాలు ఆసుపత్రుల యందే జరగాలన్నారు. తద్వారా మాతా శిశుమరణాలు తగ్గుతాయన్నారు. ఆశావర్కర్లు ఇందుకై కృషి జరపాలన్నారు. చిన్నపాటి కార్యకర్తల పారితోషికం లేని కార్యకర్తలమని తలంచరాదన్నారు. మాతా శిశు మరణాలు తగ్గంచుటలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఆసుపత్రులలో చేయించుకొనేలా అవగాహణ కల్పించి అటువంటి మహిళలకు సహాయ మందించుట కంటే అత్యుత్తమ సేవాకార్యక్రమం మరొకటి లేదని జిల్లా కలెక్టరు ఆశావర్కర్లకు ఉద్బోధించారు.

ప్రతి మసం గ్రామస్థాయిలో జరిగే గ్రామ సమైఖ్య మండలి సమావేశాలలో ఈ విషయాన్ని ఆశావర్కర్లు తెలియజేయాలన్నారు. పరిసరాలు, పరిశుభ్రత, బ్యాంకులతో రుణసదుపాయం, అతిస్వల్ప మొత్తం ప్రీమియంతో బీమాసదుపాయ, సకాలంలో ప్రభుత్వ మందించే ఆర్థిక సహాయంతో గృషనిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, ఆహారభద్రత, పాడిపశువుల పెంపకం, ఇతరత్రా అంశాలను, గ్రామీణ మహిళలకు, తెలియపర్చుటకు ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖ సిబ్బంది గ్రామసమైఖ్య మండలి సమావేశాలను వేదికగా ఉపయోగించు కోవాలన్నారు. గ్రామసమైఖ్య మండలి సమావేశమును చీటీ వ్యాపారంలావాదేవీలుగా నిర్వహించరాదన్నారు. సాధికారత కలిగేలా సమావేశాల్ని నిర్వహించాలన్నాలరు.

నిస్సహాయతను తొలగించుటకు, ఆత్మ స్థైర్యం కల్గించుటకు ప్రతి ఒక్కనిరుపేద 15/- రూపాయల ప్రీమియం చెల్లింపుతో తపాలా బీమా పథకం నందు సభ్యులుగా చేర్పించాలన్నారు. అమ్ ఆద్మి బీమా యోజన పథకాలను చేనేత కార్మికులు బుంకర్ బీమా యోజన పథకం విరివిగా వినియోగించుకోవాలన్నారు. ఆహారభద్రతకై పంట కాలములోనే ధాన్యం ధరలు తక్కువగా ఉంటాయని ఆసమయముననే ధాన్యం కొనుకొలు చేసినచో ఎంతో ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహ లబ్దిదారులు ప్రభుత్వం చే మంజూరు చేయబడిన ఆర్థిక సహాయముతో మూడు మాసాలు కాలములో గృహనిర్మాణంను పూర్తి చేసుకున్నచో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల చెంతకు వెళ్లవలసిన అవసరత ఏర్పడదన్నారు. బహిరంగ మలవిసర్జాన విడనాడి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు అధికస్థాయిలో చేపట్టాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వలన మహిళలకు గౌరవం చేకూరుతుందన్నారు. అతిస్వల్ప మొత్తంతో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారిని అభినందించుటకు సమావేశం నిర్విహించి ప్రతి ఒక్కరూ ఆపద్భతిని పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంగమ్మతల్లి దయ అనెడి భావన విడనాడి భూగర్భ జలాలు అందుబాటులో లేవనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి రక్షితమంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో అందరికి ఆమోదాద యోగ్యమైన వ్యక్తులను గుర్తించి వారి ద్వారా సమస్యలు తెలుపుకొనుటకు, పరిష్కరింప చేసుకొనుటకు కృఁషీ జరుపాలన్నారు.

ప్రభుత్వ వివిధ పథకాలను రూపొందించి గ్రామీణ ప్రజల చెంతకు చేరమేయుటకు గ్రామాలను బలోపేతం చేయడానికి హస్తానలను చాపుతుందని ఈ పథకాల అమలుకు ప్రతి సిబ్బరిలోనూ ఆలోచన ఆచరణ అమలు, ధృధసంకల్పం, అవగాహన పొందాలని జిల్లా కలెక్టరు ఉపాధిహామి పథకంలో అవార్డు పొందినందుకు గ్రామ మేలుకొలుపు కార్యక్రమాన్ని బత్తలపల్లి మండల కేంద్రంలో నిర్వహించినందులకు ప్రజలు సన్మానించారు.